బడంపేటలో ఒకరికి డెంగీ

కోహీర్, ఆగస్టు 28: మండలంలోని బడంపేట గ్రామానికి చెందిన ఓ మహిళకు డెంగీ సోకినట్లు వైద్యాధికారి డాక్టర్ నరేందర్ తెలిపారు. బుధవారం బిలాల్‌పూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో గ్రామంలో వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. అనారోగ్యంతో బాధపడుతున్న ఆమెకు వైద్య పరీక్షలు నిర్వహించి డెంగీ సోకినట్లు నిర్ధారించారు. మందులు అందజేసి, ఇంటి పరిసరాలను పరిశీలించారు.

పకడ్బందీగా శాంతి భద్రతల పరిరక్షణ

రాయికోడ్, ఆగస్టు 28: మండల పరిధిలో శాంతి భద్రతలు కాపాడాలని జహీరాబాద్ రూరల్ సీఐ హనుమంతు అన్నారు. బుధవారం రాయికోడ్ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. గ్రామాల్లో ఎవరైనా శాంతి భద్రతాలకు విగాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. సిబ్బంది ప్రతిరోజూ వాహనాలను తనిఖీ చేయాలన్నారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలన్నారు. వాహనదారులు రోడ్డు నిబంధనలను తప్పక పాటించాలని కోరారు. ఎస్ఐ కృష్ణయ్య ఉన్నారు.

ఫీవర్ సర్వే పరిశీలన

బొల్లారం, ఆగస్టు 28: బొల్లారం మున్సిపాలిటీ పరిధిలో కొనసాగుతున్న ఇంటింటి ఫీవర్ సర్వేను బుధవారం మున్సిపల్ కమిషనర్ మంగతాయారు పర్యవేక్షించారు. ఈ సందర్భంగా పలు వార్డుల్లో సర్వే బృందాలు ఇంటింటికీ వెళ్లి సేకరిస్తున్న వివరాలను పరిశీలించారు. సీజనల్ వ్యాధుల నివారణకు కుటుంబ సభ్యులందరూ సర్వేలో పాల్గొని అధికారులకు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో ఆర్వో నర్సింలు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ వినోద్‌కుమార్ పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

బొల్లారం, ఆగస్టు 28: రోడ్డు ప్రమాదంలో గాయపడిన ఓ మహిళకు కాంగ్రెస్ నాయకులు ఆపన్నహస్తం అందించారు. ఇటీవల జరిగి రోడ్డు ప్రమాదంలో మున్సిపాలిటీ పరిధిలోని మల్లన్న బస్తీకి చెందిన పుష్ప రెండు చేతులకు తీవ్ర గాయాలయ్యాయి. కాంగ్రెస్ యువజన నాయకుడు అబ్దుల్ బషీర్ అనుచరులతో కలిసి బాధితురాలిని పరామర్శించారు. ఆమె వైద్య ఖర్చుల నిమిత్తం రూ.70 వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఆయన వెంట కాంగ్రెస్ బొల్లారం అధ్యక్షుడు జైపాల్ రెడ్డి, కోఆప్షన్ సభ్యుడు మునీర్, నాయకులు ప్రవీణ్ రెడ్డి, నరసింహ, రాజు ఉన్నారు.

'ఎల్ఆర్ఎస్'పై స్థలాల పరిశీలన

వట్‌పల్లి, ఆగస్టు 28: ఎల్ఆర్ఎస్ కింద వచ్చిన దరఖాస్తులకు సంబంధించి ఇండ్ల స్థలాలను మండల అధికారులు పరిశీలించారు. మండలంలోని షాద్‌నగర్, దేవునూర్ గ్రామాల్లో బుధవారం ఎల్ఆర్ఎస్ దరఖాస్తు చేసుకున్న ఇండ్లను మండల అధికారులు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సర్వే నంబర్లు, ప్లాట్ అప్లికేషన్లు, రోడ్డు విస్తీర్ణం, ఇనాం భూమి వంటి అంశాలను పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపీడీవో శశిప్రభ, తహసీల్దార్ శ్రీనివాస్‌రావు పాల్గొన్నారు.

నేడు చెక్కుల పంపిణీ

హత్నూర, ఆగస్టు 28: కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను గురువారం ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి లబ్ధిదారులకు పంపిణీ చేయనున్నట్లు తహసీల్దార్ ఫర్హీన్ షేక్ తెలిపారు. హత్నూర రైతువేదికలో మధ్యాహ్నం చెక్కులు పంపిణీ చేస్తారని, లబ్ధిదారులు హాజరుకావాలని కోరారు.

ఎమ్మెల్యే మాణిక్‌రావు చేతులమీదుగా

కోహీర్, ఆగస్టు 28: కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పస్తాపూర్ ఎస్వీ ఫంక్షన్ హాలులో ఉదయం 11గంటలకు ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు పంపిణీ చేస్తామని ఆర్డీవో రాజు తెలిపారు. జహీరాబాద్, మొగుడంపల్లి, కోహీర్, న్యాల్‌కల్, ఝరాసంగం మండలాలకు చెందిన 617 మంది లబ్ధిదారులకు చెక్కులను అందజేస్తారన్నారు. లబ్ధిదారులు సకాలంలో హాజరు కావాలని సూచించారు.

అర్థమయ్యేలా బోధించాలి

ట్రైనీ కలెక్టర్ మనోజ్‌కుమార్

లింగంపల్లి గురుకులంలో వంటలను పరిశీలిస్తున్న ట్రైనీ కలెక్టర్ మనోజ్‌కుమార్

మునిపల్లి, ఆగస్టు 28: విద్యార్థులకు అర్థమయ్యేలా పాఠాలు బోధించాలని ట్రైనీ కలెక్టర్ మనోజ్‌కుమార్ అన్నారు. బుధవారం బుధేరా ప్రభుత్వ పాఠశాల, లింగంపల్లి గురుకుల పాఠశాల, కళాశాలను జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లుతో కలిసి ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ట్రైనీ కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులను సొంత పిల్లలుగా భావించి పాఠాలు చెప్పాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులకు నిజ జీవితంలో బంగారు భవిష్యత్ ఉంటుందని, ప్రభుత్వ పాఠశాలల్లో అనుభవం గల ఉపాధ్యాయులు ఉంటారని, ప్రతి విద్యార్థి ఓ లక్ష్యం పెట్టుకొని ఆ వైపు సాగాలన్నారు. ఆయా పాఠశాలల్లో నెలకొన్న సమస్యలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. మునిపల్లి ఎంఈవో దశరథ్, లింగంపల్లి, గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ చైతన్య ఉన్నారు.

బాధిత రైతుకు బీఆర్ఎస్ నేతల సాయం

బాధిత కుటుంబానికి రూ.2లక్షల చెక్కు అందజేస్తున్న బీఆర్ఎస్ నియోజకవర్గ నాయకులు

జిన్నారం, ఆగస్టు 28: గడ్డపోతారం పంచాయతీ కిష్టయ్యపల్లి గ్రామానికి చెందిన బాశెట్టి సాయికుమార్, సంతోష్‌కుమార్‌కు చెందిన 18 బర్రెలు ఇటీవల కాలుష్య జలాలు తాగి మృతి చెందిన విషయం తెలిసిందే. బర్రెల మృతితో కుటుంబానికి భారీ నష్టం వాటిల్లింది. స్పందించిన బీఆర్ఎస్ నియోజకవర్గ నాయకులు బుధవారం కిష్టయ్యపల్లి గ్రామానికి వెళ్లి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. రూ.2లక్షల ఆర్థికసాయం అందజేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి పరిశ్రమలపై చర్యలు తీసుకోవాలని, బాధిత కుటుంబానికి నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు కోలను బాల్‌రెడ్డి, ఆదర్శ్‌రెడ్డి, వెంకటేశంగౌడ్, ప్రకాష్‌చారి, తొంట అంజయ్య, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాజేశ్, మాజీ సర్పంచ్‌లు సురేందర్‌గౌడ్, జనార్దన్, ఆంజనేయులు, ఖదీర్, నాయకులు ఆకుల నవీన్, బాశెట్టి రాజు, వేణు, వెంకటేశ్, పెంటేశ్; కుమార్, శ్రీధర్, పరమేశ్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, కృష్ణాగౌడ్, గణేశ్, భీమ్‌రావు పాల్గొన్నారు.

కార్మికులకు ఏకరూప దుస్తులు పంపిణీ

కార్మికులకు ఏకరూప దుస్తులు పంపిణీ చేస్తున్న చైర్‌పర్సన్ రోజాబాల్ రెడ్డి

బొల్లారం, ఆగస్టు 28: మున్సిపాలిటీ పరిధిలో విధులు నిర్వహించే కార్మికులకు బుధవారం కార్యాలయ ఆవరణలో చైర్‌పర్సన్ రోజాబాల్‌రెడ్డి కమిషనర్ మంగతయారుతో కలిసి ఏకరూప దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మున్సిపాలిటీలో పనిచేసే వాటర్ లైన్‌మెన్స్, ఎలక్ట్రిషన్స్ సేవలను అభినందించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో వారి సేవలు అమూల్యమైనవని పేర్కొన్నారు. మొత్తం 16 మంది కార్మికులకు దుస్తులు అందజేశారు. కార్యక్రమంలో ఏఈ కిష్టయ్య, శానిటరీ ఇన్‌స్పెక్టర్ వినోద్‌కుమార్, ప్రశాంత్ పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

మున్సిపాలిటీ పరిధిలోని 3, 22 వార్డుల్లో నూతనంగా నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులకు మున్సిపల్ చైర్‌పర్సన్ కోలన్ రోజాబాల్ రెడ్డి, కమిషనర్ మంగతాయారుతో కలిసి బుధవారం శంకుస్థాపన చేశారు. పనులను నాణ్యతగా చేపట్టి సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు సాయికిరణ్ రెడ్డి, శ్రీకాంత్ యాదవ్, ఏఈ కిష్టయ్య, సిబ్బంది ప్రశాంత్, మాజీ వార్డు సభ్యురాలు రజిత శేషారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

చిన్నారి సహస్రరెడ్డికి అభినందనలు

సదాశివపేట, ఆగస్టు 28: పట్టణంలోని సెయింట్ ఆంథోనీస్ హై స్కూల్‌లో రెండో తగరతి చదువుతున్న చిన్నారి మేకల సహస్రరెడ్డి సంగారెడ్డిలో జరిగిన అంతర్జాతీయ స్థాయి కూచిపూడి నృత్యంలో వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో గుర్తింపు పొందడం అభినందనీయమని ప్రిన్సిపాల్ ఆనంద్ ప్రశాంత్ రెడ్డి అన్నారు. నటరాజ స్ఫూర్తి డ్యాన్స్ అకాడమీ(కూచిపూడి) నాట్యగురువు జ్యోతి కులకర్ణి శిక్షణలో 131 మంది విద్యార్థులతో కలిసి నిరంతరాయంగా 9.05 నిమిషాలు పలుకే బంగారమాయేనే అనే రామదాసు కీర్తనతో నృత్యార్చన చేసి వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం సంపాదించుకున్నారు. ఈ సందర్భంగా వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ సంస్థ భారత ప్రతినిధి బింగి నరేందర్‌గౌడ్ అందజేసిన యోగ్యతాపత్రాన్ని ప్రిన్సిపాల్ పాఠశాలలో చిన్నారి సహస్రరెడ్డికి అందించి అభినందించారు.

బాధిత కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే పరామర్శ

నారాయణఖేడ్, ఆగస్టు 28: నారాయణఖేడ్ మండలం చాప్టా కె గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు మాదయ్యస్వామి భార్య మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి బుధవారం బాధితుల ఇంటికి వెళ్లి మృతికి గల కారణాలను తెలుసుకొని పరామర్శించారు. మాజీ సర్పంచ్ సంగప్ప, నాయకులు సంజీవ్‌కుమార్ ఉన్నారు.

అమరుల స్ఫూర్తితో పోరాడుతాం

విద్యుత్ అమరవీరులకు నివాళులర్పిస్తున్న సీపీఎం నాయకులు

సదాశివపేట, ఆగస్టు 28: విద్యుత్ అమరవీరుల స్ఫూర్తితో ప్రజా సమస్యలపై పోరాటాలు చేస్తామని సీపీఎం ఏరియా కార్యదర్శి ప్రవీణ్‌కుమార్ అన్నారు. బుధవారం స్థానిక కార్యాలయంలో సీపీఎం ఆధ్వర్యంలో విద్యుత్ అమరవీరులకు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో విద్యుత్ చార్జీలు పెంచడాన్ని నిరసిస్తూ 2000 సంవత్సరం ఆగస్టు 8న బషీర్‌బాగ్‌లో పెద్ద ఎత్తున నిర్వహించిన పోరాటంలో పోలీసులు జరిపిన కాల్పుల్లో ముగ్గురు వీరమరణం పొందారని గుర్తు చేశారు. అమరవీరుల స్ఫూర్తిగా ప్రజలను ఐక్యం చేసి సమస్యలపై పోరాటా లు చేస్తామన్నారు. కార్యక్రమంలో సీపీఎం నాయకుడు రమేశ్ గౌడ్, బస్సు డ్రైవర్స్ యూనియన్ నాయకులు శ్రీనివాస్, మహీబ్‌అలీ, పాపయ్య, మహేందర్ పాల్గొన్నారు.

భావితరాలకు మార్గదర్శకులుగా ఉండాలి

అందోల్, ఆగస్టు 28: యువత భావితరాలకు మార్గదర్శకులుగా నిలవాలని ఎస్సై పాండు అన్నారు. బుధవారం జోగిపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ ఆన్‌లైన్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. క్రమశిక్షణతో మెలిగి తల్లిదండ్రులకు, కళాశాలకు మంచి పేరు తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ శ్రీనివాస్, సిబ్బంది విఠల్, శ్రీనివాస్, శ్రావణ్‌కుమార్, మల్లేశం, గోవర్ధన్ రెడ్డి ఉన్నారు.

ఎయిర్‌పోర్టుకు తరలిన బీఆర్ఎస్ నేతలు

హైదరాబాద్ ఎయిర్‌పోర్టుకు తరలివెళ్లిన బీఆర్ఎస్ నాయకులు

హత్నూర, ఆగస్టు 28: ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు సుప్రీంకోర్టు బెయిల్‌పై విడుదల చేయడంతో బుధవారం హైదరాబాద్‌కు రానున్న నేపథ్యంలో స్వాగతం పలికేందుకు బీఆర్ఆర్ నాయకులు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో హత్నూర నుంచి హైదరాబాద్‌లోని ఎయిర్‌పోర్టుకు తరలివెళ్లారు. కార్యక్రమంలో నాయకులు శివశంకర్‌రావు, దండు ప్రవీణ్ రావు, సురేశ్‌గౌడ్, అజ్మత్‌అలీ, అర్జున్, శంకర్, కృష్ణగౌడ్, జనార్దన్, శ్రీశైలం పాల్గొన్నారు.

ట్రాన్స్‌ఫార్మర్‌ను పైకి అమర్చిన సిబ్బంది

రోడ్డుపక్కన కిందకు ఉన్న ట్రాన్స్‌ఫార్మర్‌ను పైకి ఏర్పాటు చేసిన సిబ్బంది

హత్నూర, ఆగస్టు 28: మండల కేంద్రమైన హత్నూరలో రోడ్డు పక్కన ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను బుధవారం విద్యుత్ సిబ్బంది పైకి ఏర్పాటు చేశారు. మంగళవారం 'నమస్తే తెలంగాణ దిన పత్రికలో ప్రచురితమైన 'రోడ్డుపక్కన పొంచివున్న ప్రమాదం' కథనానికి స్పందించిన విద్యుత్ సిబ్బంది బుధవారం కిందకు ఉన్న ట్రాన్స్‌ఫార్మర్‌ను పైకి ఏర్పాటు చేశారు.

నమస్తే తెలంగాణ ఎఫెక్ట్

కాకతీయనగర్‌లో థీమ్ పార్కు

రామచంద్రాపురం, ఆగస్టు 28: కాకతీయనగర్‌లోని కాలనీ సొసైటీ కార్యాలయం వద్ద ఉన్న ఖాళీ స్థలంలో థీమ్ పార్కుని ఏర్పాటు చేయిస్తామని కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పానగేశ్ అన్నారు. బుధవారం ఆర్సీపురం డివిజన్‌లోని కాకతీయనగర్‌లో కార్పొరేటర్ పర్యటించారు. కాలనీ సొసైటీ సభ్యులతో కలిసి థీమ్ పార్కు ఏర్పాటుపై చర్చించారు. ప్రజలకు ఆహ్లాదాన్ని అందించేందుకు అన్ని సౌకర్యాలతో పార్కు ఏర్పాటుకు కృషి చేస్తామని, పార్కులోనే వాకింగ్ ట్రాక్, ఓపెన్ జిమ్, గార్డెన్, ప్లేఆపరేటర్స్, ఫౌంటేన్, మోడల్ కమాన్‌తోకూడిన థీమ్ పార్కు ఏర్పాటుకు త్వరలోనే నిధులు మంజూరు చేయిస్తామని తెలిపారు. టీచర్స్ అపార్ట్‌మెంట్ నుంచి రోడ్డు నంబర్ 5లోని సర్దార్ పటేల్ విగ్రహం వరకు ఉన్న డ్రైనేజీ సమస్యను పరిష్కరిస్తామన్నారు. కాలనీ అధ్యక్షుడు అమృత్‌సాగర్, నరేంద్రబాబు, ప్రభాకర్‌రెడ్డి, ప్రవీణ్, సోనుగౌడ్, రమేశ్‌బాబు, వెంకట్‌రావు, శేషాద్రి, బసవరాజ్, కృష్ణారెడ్డి, మునిందర్, పాండురంగం, శేఖర్‌రెడ్డి ఉన్నారు.

లీఫార్మాపై చర్యలు తీసుకోవాలి

పీసీబీ ఈఈ కుమార్‌పాఠక్‌కు ఫిర్యాదు చేస్తున్న గడ్డపోతారం గ్రామస్తులు

జిన్నారం, ఆగస్టు 28: నిబంధనలు పట్టించుకోకుండా రసాయన వ్యర్థాలను యథేచ్ఛగా బయటకు వదులుతున్న లీఫార్మా పరిశ్రమపై కఠిన చర్యలు తీసుకోవాలని గడ్డపోతారం గ్రామస్తులు పీసీబీ మెంబర్ సెక్రటరీ రవి గుగులోత్‌కు బుధవారం ఫిర్యాదు చేశారు. అలాగే రామచంద్రాపురంలోని పీసీబీ ప్రాంతీయ కార్యాలయంలో ఈఈ కుమార్‌పాఠక్‌కు ఫిర్యాదు చేశారు. ఈ నెల 24న లీఫార్మా పరిశ్రమ రసాయన వ్యర్థాలను పదకొండు పైపులద్వారా బయటకు పంపిస్తూ దొరికారని, దీనికి సంబంధించిన వీడియోలు, ఫొటోలు ఉన్నాయని అధికారులకు తెలిపారు. గ్రామస్తుల ఫిర్యాదు మేరకు పీసీబీ ఏఈ రవికుమార్ లీఫార్మా పరిశ్రమలో, బయట రసాయన వ్యర్థాల శాంపిల్స్ సేకరించారు. నిబంధనలు పట్టించుకోకుండా విచ్చలవిడిగా రసాయన వ్యర్థాలను వదులుతూ కాలుష్యానికి కారణమవుతున్న లీఫార్మా పరిశ్రమపై చర్యలు తీసుకోవాలని కోరారు. నాయకులు శ్రీనివాస్, బాలయ్య, సత్యనారాయణ, నాగరాజు ఉన్నారు.

రైతుల వివరాలను సేకరించాలి

కోహీర్: కవేలిలో రైతులతో మాట్లాడుతున్న జిల్లా వ్యవసాయాధికారి శివప్రసాద్

కోహీర్, ఆగస్టు 28: క్రాప్ లోన్ రూ.2 లక్షలకు పైగా ఉన్న రైతులను గుర్తించి వివరాలు సేకరించాలని జిల్లా వ్యవసాయాధికారి శివప్రసాద్ అధికారులను ఆదేశించారు. బుధవారం మండలంలోని కవేలి గ్రామంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన సర్వేను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేషన్ కార్డు లేకపోయినా రుణమాఫీ చేసే అవకాశం ఉన్నదన్నారు. రైతు కుటుంబంలోని ప్రతిఒక్కరి ఆధార్ నంబర్‌ను కంప్యూటరీకరించాలని సూచించారు. రోజుకు కనీసం వందమంది రైతుల వివరాలను సేకరించాలన్నారు. కార్యక్రమంలో ఏడీఏ భిక్షపతి, ఏవో నవీన్‌కుమార్, ఏఈవో శ్రీనివాస్, రైతులు ఉన్నారు.

న్యాల్‌కల్‌లో..

న్యాల్‌కల్, ఆగస్టు 28: మండలంలోని గ్రామాల్లో రుణమాఫీ కానీ రైతు కుటుంబ సభ్యుల వివరాలను సేకరిస్తున్నట్లు మండల వ్యవసాయాధికారి అభినాష్‌వర్మ తెలిపారు. బుధవారం మండలంలోని రేజింతల్, న్యాల్‌కల్ గ్రామాల్లో కుటుంబ సభ్యుల నిర్ధరణతో రుణమాఫీ కానీ రైతులకు సంబంధించి భార్య, భర్తల ఆధార్ కార్డు వివరాలను ప్రత్యేక యాప్‌లో నమోదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు సెప్టెంబర్ 4వ తేదీ వరకు రుణమాఫీ కానీ రైతు కుటుంబ సభ్యుల వివరాలను సేకరిస్తున్నామన్నారు. మండలంలో 1,740 మంది రైతుల కుటుంబ సభ్యుల వివరాలు నిర్ధారణ కాకపోవడంతో రుణమాఫీ కాలేదన్నారు.

రాయికోడ్‌లో..

రాయికోడ్, ఆగస్టు 28: రైతులకు రూ.2 లక్షలు పంట రుణమాఫీలో రేషన్‌కార్డు లేని కారణంగా అర్హత పొందలేక అనేకమంది రైతులు ఇబ్బందులు పడుతున్నారని మండల వ్యవసాయాధికారి సారిక అన్నారు. బుధవారం మండల పరిధిలోని యూస్‌పూర్, అల్లాపూర్, రాయికోడ్ గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి 28 మంది రైతుల వివరాలను తీసుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఏఈవో యాదగిరి, రైతులు ఉన్నారు.

అధికారులకు సహకరించాలి

కల్హేర్, ఆగస్టు 28: రూ.2 లక్షల రుణమాఫీ వర్తించని రైతులు రేషన్‌కార్డు, కుటుంబ సభ్యుల ఆధార్‌కార్డులు, కుటుంబ ధ్రువీకరణ పత్రం ఏఈవోలకు అందజేయాలని ఏడీఏ నూతన్‌కుమార్ కోరారు. బుధవారం రైతు వేదికలో రైతు భరోసా యాప్‌లో రైతు కుటుంబ సభ్యుల గ్రూపింగ్ నమోదు ప్రక్రియను పరిశీలించారు. అనంతరం రైతుల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. కార్యక్రమంలో ఏఈవోలు సంతోష, ప్రతిభ, రైతులు పాల్గొన్నారు.

పలువురు అధికారులపై సస్పెన్షన్ వేటు

అందోల్, ఆగస్టు 28: విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని కలెక్టర్ వల్లూరి క్రాంతి అధికారులను హెచ్చరించారు. అందోల్-జోగిపేట మున్సిపాలిటీ పరిధిలో మంగళవారం డ్రైడే కార్యక్రమంలో భాగంగా వివిధ కార్యాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. జోగిపేట ప్రభుత్వ దవాఖానలో సమయపాలన పాటించని చిన్న పిల్లల వైద్యుడు నాగరాజు, దివాకర్‌ను బుధవారం సస్పెండ్ చేశారు. అందోల్ బస్తీ దవాఖానలో విధుల్లో నిర్లక్ష్యంగా వహించిన వైద్యురాలు రిజ్వానాకు మెమో జారీ చేసి, నర్సు రేణుకారాథోడ్‌ను విధుల నుంచి తొలిగించారు. తహసీల్దార్ నజీంను సస్పెండ్ చేశారు. ప్రభుత్వ ఉద్యోగంలో ఉంటూ ప్రజలకు అందుబాటులో లేని ఉద్యోగులు అవసరం లేదని కలెక్టర్ క్రాంతి హెచ్చరించారు.

మునిపల్లి ఏవో సస్పెండ్

మునిపల్లి,ఆగస్టు 28: మండల వ్యవసాయాధికారి అనితరెడ్డి సస్పెండ్ అయిన విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వారం క్రితం సదాశివపేట మండలం నుంచి మునిపల్లి మండలానికి బదిలీపై వచ్చారు. రెండు సంవత్సరాల క్రితం ఆమె సదాశివపేట మండలంలో విధులు నిర్వహిస్తున్న సమయంలో గడువు ముగిసిన పత్తి విత్తనాలను విక్రయిస్తున్న విషయం తెలిసి దుకాణంపై చర్యలు తీసుకోవడంలో నిర్లక్ష్యం చేసినందుకు సస్పెండ్ అయినట్లు సమాచారం. ఈ విషయమై జిల్లా వ్యవసాయాధికారికి వివారణ కోరగా మునిపల్లి ఏవో సస్పెండ్ అయిన విషయం నిజమేనని, త్వరలోనే ఇన్‌చార్జి అధికారిని నియమిస్తామని తెలిపారు.

రాంగ్‌రూట్‌లో వచ్చిన ఐదుగురిపై కేసు

రామచంద్రాపురం, ఆగస్టు 28: రాంగ్ రూట్‌లో వచ్చిన ఐదుగురు వాహనదారులపై ట్రాఫిక్ పోలీసులు కేసు నమోదు చేశారు. తెల్లాపూర్‌లోని సాయిబాబా ఆలయం సమీపంలో ట్రాఫిక్, కొల్లూర్ పోలీసులు సంయుక్తంగా వాహనాల తనిఖీ చేస్తున్న క్రమంలో రాంగ్‌రూట్‌లో వచ్చిన ఐదుగురు వాహనదారులను పోలీసులు పట్టుకొని కేసు నమోదు చేసి కొల్లూర్ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఎస్సై రాములు మాట్లాడుతూ రాంగ్‌రూట్‌లో డ్రైవింగ్ శ్రేయస్కరం కాదని, ట్రాఫిక్ రూల్స్‌ని పాటించని వారిపై కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు.

అక్రమ నిర్మాణం కూల్చివేత

పటాన్‌చెరు, ఆగస్టు 28: ఇంద్రేశం పంచాయతీలో అనుమతులు లేకుండా నిర్మిస్తున్న బహుళ అంతస్తుల నిర్మాణాన్ని గ్రామ కార్యదర్శి సుభాష్ సిబ్బందితో కలసి కూల్చివేశారు. బుధవారం పటాన్‌చెరు మండలం పీఎస్ఆర్ టౌన్‌షిప్‌లో అక్రమంగా నిర్మిస్తున్న బహుళ అంతస్తుల నిర్మాణంపై వచ్చిన ఫిర్యాదు మేరకు కార్యదర్శి చర్యలు తీసుకున్నారు. సిబ్బందితో కలసి అదనపు స్లాబ్‌లను కూల్చే పనిని ప్రారంభించారు. ఈ సందర్భంగా అపార్ట్‌మెంట్ నిర్మాణ సంస్థ ప్రతినిధులు కూల్చివేతలను అడ్డుకునే ప్రయత్నం చేసినా కూల్చివేతలు కొనసాగించారు. అక్రమ నిర్మాణాలపై ఇచ్చే నోటీసులను ధిక్కరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE AT .ZAHEERABAD
O. S. NO 32 OF 2023
Between:
Bank of Baroda. Branch Zaheerabad, ... Plaintiff
And
Sri M.Narsimulu. ....Defendant.
To
Sri M. Narsimulu S/o M. Basgonda. Age 42 years. occ: Agriculture. R/o Raipally Raikode, Mandal, Sangareddy District. 502 257.
Where as Plaintiff Bank filled the above suit against you for recovery of amount. The same is posted on 20.09.2024. for your appearance. You are here by required to appear on that day at 10 30 AM either in person or through pleader, failing which the matter will be decided as per law
(BY ORDER OF THE COURT)
Sd/- **VILAS SHASTRY**
Advocate, ZAHEERABAD

క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్

పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి

పటాన్‌చెరు: క్రీడాపోటీలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే, కార్పొరేటర్ మెట్టు కుమార్‌యాదవ్

పటాన్‌చెరు, ఆగస్టు 28: క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్ ఉంటుందని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. బుధవారం పటాన్‌చెరు పట్టణంలోని మైత్రి మైదానంలో ఏర్పాటు చేఇన 68వ స్కూల్ గేమ్ ఫెడరేషన్ మండల స్థాయి క్రీడోత్సవాలను కార్పొరేటర్ మెట్టు కుమార్‌యాదవ్‌తో కలిసి క్రీడాజ్యోతి వెలిగించి ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడాకారులను ఎమ్మెల్యే పరిచయం చేసుకుని మాట్లాడారు. క్రీడాకారులకు అండగా నిలుస్తానని కార్పొరేటర్ మెట్టు కుమార్‌యాదవ్ తెలిపారు. కార్యక్రమంలో ఎంఈవో పీపీ రాథోడ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్‌కుమార్, ఎస్‌జీఎఫ్ నియోజకవర్గ కార్యదర్శి గౌసొద్దీన్, నాయకులు అఫ్జల్, ప్రమోద్‌గౌడ్, వెంకటేశ్, మల్లారెడ్డి, ఇమ్రాన్ పాల్గొన్నారు.

అట్టహాసంగా ఎస్‌జీఎఫ్ క్రీడా పోటీలు

చౌటకూర్/జిన్నారం, ఆగస్టు 28:ఎస్‌జీఎఫ్ క్రీడోత్సవాలు బుధవారం చౌటకూర్‌లో అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. స్థానిక జడ్పీహెచ్ఎస్ పాఠశాల ఆవరణలో పోటీలను పీజీ హెచ్ఎం కృష్ణారెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. టీపీఆర్‌టీయూ మండల అధ్యక్షుడు సి.మోహన్‌రెడ్డి, పీడీలు కృష్ణ, అరుణ, జైసింగ్, పీఈటీ నగేష్ తదితరులు పాల్గొన్నారు. జిన్నారం గురుకుల పాఠశాలలో ఎంపీడీఓ అరుణ, ఎంఈవో జమినీకుమారి క్రీడాపోటీలను ప్రారంభించారు. క్రీడల్లో గెలుపోటములు సహజమేనన్నారు.

సిర్గాపూర్‌లో..

సిర్గాపూర్, ఆగస్టు 28: మండల కేంద్రమైన సిర్గాపూర్ హైస్కూల్‌లో మండల స్థాయి క్రీడా పోటీలు బుధవారం ప్రారంభమయ్యాయి. జీహెచ్ఎం నాగారం శ్రీనివాస్ క్రీడల పతాకాన్ని ఆవిష్కరించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. వాసర్, కడ్పల్, నల్లవాగు, ఎస్టీ బాలికల గురుకులం, కేజీబీవీల నుంచి బాల బాలికలు కబడ్డీ, ఖోఖో ఆటలు ఆడారు. ఇందులో క్రీడా ఉపాధ్యాయులు రమేశ్, సంతోష్, దేవీసింగ్, రాజు, సుమలత, మీన, టీచర్లు, రహీం, వెంకట్‌రాథోడ్ పాల్గొన్నారు.

చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి

న్యాల్‌కల్, ఆగస్టు 28: విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని మండల విద్యాధికారి మారుతీరాథోడ్ అన్నారు. మండలంలోని హద్నూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా ప్రాంగణంలో రెండు రోజులపాటు జరిగే మండల స్థాయి స్కూల్ గేమ్ ఫెడరేషన్ క్రీడా పోటీలు ఉత్సాహంగా ప్రారంభమయ్యాయి. హెచ్ఎంలు అమృత్, రాజ్‌కుమార్, ఫిజికల్ డైరెక్టర్ భాగ్యలక్ష్మి, పార్వతీ, సంతోష్ రెడ్డి, సరోజిని పాల్గొన్నారు.

క్రీడలతో గుర్తింపు

గుమ్మడిదల, ఆగస్టు 28: క్రీడలతో మంచి గుర్తింపు వస్తుందని ఎంపీడీవో ఉమాదేవి అన్నారు. బుధవారం గుమ్మడిదలలో ఎస్‌డీ హెచ్ఎస్ పాఠశాలలో మండలస్థాయి క్రీడోత్సవాలను ఇన్‌చార్జి ఎంఈవో రాంబాబుతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ప్రిన్సిపాల్ లత, తదితరులు పాల్గొన్నారు.

సందడిగా క్రీడా పోటీలు

సదాశివపేట, ఆగస్టు: పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఎస్‌జీఎఫ్ ఆధ్వర్యంలో మండలస్థాయి వాలీబాల్, ఖోఖో, కబడ్డీ పోటీలు నిర్వహించారు. 600 మంది విద్యార్థులు పోటీలో పాల్గొన్నారని మండల నోడల్ అధికారి సుధాకర్ తెలిపారు. కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు జయసుధ, వినయ్‌కుమార్, రాజశ్రీ, నిజామొద్దీన్, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్‌గౌడ్, శ్రీనివాస్, దుర్గా ప్రసాద్, నవీన్‌చంద్, సౌజన్య, సునీత పాల్గొన్నారు.

ఉరేసుకొని వ్యక్తి ఆత్మహత్య

అమీన్‌పూర్, ఆగస్టు 28: మద్యం సేవించి భార్యతో గొడవ పడి ఇంట్లో ఫ్యానుకు ఉరివేసుకొని ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన అమీన్‌పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. బతుకుదెరువు కోసం రజనీశ్‌కుమార్ నామ్‌దేవ్(31) మధ్యప్రదేశ్ రాష్ట్రం నుంచి మూడు నెలల క్రితం తల్లి, భార్యా పిల్లలతో కలిసి మున్సిపల్ పరిధిలోని మారుతీ హిల్స్ బంధం కొమ్ముకు వచ్చి నివాసం ఉంటున్నారు. కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. మంగళవారం రాత్రి పూటుగా మద్యం సేవించి ఇంటికి వచ్చి భార్య శారదతో గొడవ పడ్డాడు. అదే రాత్రి ఇంట్లో ఫ్యాన్‌కు చున్నీతో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. వెంటనే భార్య శారద, అతడి తల్లి చందానగర్‌లోని ఓ దవాఖానకు తరలించారు. అప్పటికే అతడు మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై దుర్గయ్య తెలిపారు.

పాము కలకలం

సదాశివపేట, ఆగస్టు 28: పట్టణంలోని ఎంఈవో కార్యాలయంలో పాము కలకలం రేపింది. బుధవారం సాయంత్రం ఎంఈవో ఆఫీసులోకి పాము చొరబడింది. దీంతో ఉద్యోగులు భయాందోళనకు గురై బయటకు పరుగులు తీశారు. ఎంఈవో శంకర్ పాములు పట్టేవారికి సమాచారం అందించారు. స్నేక్ క్యాచర్ వచ్చి పామును పట్టి బస్తాలో బంధించి తీసుకెళ్లడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు.

NOTICE

Notice is hereby given to the public at large that, Shri Gundappagari Suresh, Husband of Late B.Bhagya Laxmi has applied for **Reconstitution of IOCL Retail Outlet Dealership of M/s Sree Bramaramba Mallikarjuna Filling Station at Sy.No. 256, Posannapet Village, Andhole Mandal, Sangareddy District in his favor as sole proprietor with 100% share in the said Dealership.**

Any person having any right, title, interest, claim, demand or objective of any nature whatsoever in respect of the said request is hereby required to make the same known in writing along with the documentary proof thereof, to the undersigned at M/s Indian Oil Corporation Limited, Secunderabad Divisional Office, Indian Oil Bhavan, Fatehbagh, Moosapet, Kukatpally, Industrial Estate, Sanathnagar (Post), Hyderabad-500 018, within thirty days from the date of publication hereof, failing which no further claim beyond the stipulated period of 30 days will be entertained.

Divisional Retail Sales Head
Indian Oil Corporation Limited
Secunderabad Divisional Office.
Place: Hyderabad,
Date : ....08-2024.